# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి*

గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 14 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5



## పెద్దమ్మతల్లి గుడిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పూజలు

*పాల్వంచ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి ):*

పెద్దమ్మతల్లి గుడి వద్ద నిర్మించిన నూతన శివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పూజలు ,పాల్గొన్న ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ,తెల్లం వెంకట్రావు , టీపీసీసీ సభ్యులునాగాసీతారాములు, పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి వద్ద నిర్మించిన నూతన శివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన పంక్షన్ హాలుని సందర్శించి ఆయనకి శాలువా కప్పి అభినందించారు.ఈ పూజల్లో మంత్రి వెంట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు ,టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, దేవాలయ మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, శ్రీనివాసరెడ్డి,బాదర్ల జోషి, చింతా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల లక్ష్యం 100శాతం పూర్తి చేయాలి..

### ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



# వడదెబ్బ నివారణకు.. ముందస్తు ప్రచారం

2 లో..



### లొంగిపోయిన మావోయిస్టు సభ్యులు

## ప్రశాంత జీవనాన్ని గడపాలి

### 19 మంది నిషేధిత మావోయిస్టు సభ్యుల లొంగుబాటు

### విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



2 లో...

ముక్క లేకుంటే ముద్ద దిగదా?

చికెన్ ద్వారా ప్రమాదకరమైన వైరస్ మనుసులు సోకుతుంది?

తెలుగురాష్ట్రాల్లోవిజృంభిస్తున్న వైరస్ ఏమిటి?



## చికెన్ ఇష్టంగా తింటారా...

# తస్మాత్ జాగ్రత్త ..?

*టేకులపల్లి, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :*

ముక్క దిగకుండా ముద్ద దిగడం లేదని చికెన్ కోసం ప్రయత్నించవద్దు. కోళ్లకు ఇన్ ఫ్లూయంజా సోకింది. కొన్ని రోజులు చికెన్ తినవద్దని తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. చికెన్ ప్రియులకు బ్యాడ్ న్యూస్ మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోళ్లకు హై పాథోజెనిక్ ఏవియన్ ఇన్ ఫ్లూయెంజాతో కోళ్లు మరణిస్తున్నాయని నిర్ధారణైంది. దాంతో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్ని

మిగతా 2 లో...



## గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓలకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్, భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నేడు శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు పూసపాటి సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు ముందస్తు ప్రచారం

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి*

రాబోయే వేసవి కాలం దృష్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష వి పాటిల్ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్యక్షతన జిల్లా లోని అన్ని ఆరోగ్యకేంద్రాలలో పనిచేయుచున్న వైద్యధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు , సిబ్బంది తమ తమ పరిధిలోని ఆసుపత్రులకు, పి.హెచ్.సి లకు సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేపించే కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని, రాబోయే వేసవి కాలంలో వచ్చే వడదెబ్బబారిన పడిన వారికి తక్షణ చికిత్సలో భాగంగా అన్ని రకాల మందులు, ఓ.ఆర్.ఎస్ అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణిలను 12 వారలా లోపు ఎం.సి. హెచ్ పోర్టల్ నందు నమోదు చేయాలనీ, ఏదైనా ప్రమాదకరమైన వ్యాధులు ఉంటె గుర్తించి సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని, మాతృ మరణాలను నియంత్రించాలి, ప్రతి ఒక్క ప్రాధమిక ఆరోగ్య కేంద్రం క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రోత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు గాను అవసరమైన యంత్ర పరికరాలు, సామాగ్రి మరియు సిబ్బంది కి సంబంధించి పూర్తి నివేదికలు రేపు సాయంత్రం లోగా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డాక్టర్ సుకృత , సీహెచ్ ఐ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలాజీ. ఎం.హెచ్. ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్పి చైతన్య , ఎన్.సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరున్, మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ స్పందన, డిప్యూటీ డెమో ఎం.డి .ఫైజ్ మొహి ఉద్దిన్ పాల్గొన్నారు.

## ప్రశాంత జీవనాన్ని గడపాలి

*భద్రాచలం, ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :*

మావోయిస్టులుగా మారి జనజీవనాన్ని ఇబ్బందులకు గురిచేయకుండా వారంతా ప్రజాజీవనంలోకి వచ్చి సాధారణ జీవితం గడపాలనుకోవడం శుభ పరిణామమని, ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రశాంత జీవనాన్ని గడపాలని జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజ్ అన్నారు. గురువారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులు లొంగుబాటు విషయం వెల్లడిస్తూ వారితో పాటు కుటుంబసభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ జనవరి నెలలో చర్లలో అజ్ఞాత, లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబసభ్యులతో ఆపరేషన్ చేయూతలో భాగంగా వారంతా ప్రశాంత జీవనం గడపాలని లొంగిపోయినట్లు వివరించారు. గత కొంతకాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజల్లో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటు బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే విషయాన్ని గ్రహించి మావోయిస్టు సభ్యులు పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. లొంగిపోయిన దళసభ్యులకు జీవనోపాధితో పాటు పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందాల్సిన అన్నిరకాల ప్రతిఫలాలను అందించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పుడూ కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) పరితోజ్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, 141 సీఆర్పీఎఫ్ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ ప్రీతా, డిప్యూటీ కమాండెంట్ (81 బెటాలియన్ సీఆర్పీఎఫ్) రాజేష్ డోగ్రా, మణుగూరు డీఎస్పీ రవీందర్రెడ్డి, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం సీఐలు అశోక్, రాజు, అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రేమ ఎంత మధురం....

క్షణమే యుగమై మర్చిపోలేని అనుక్షణం

గడిచిన 14 ఏళ్ల ప్రేమ ప్రయాణం

నాడు కాదన్నారు...నేడు ముద్దన్నారు...

బాధలు భరించాం.. అందరికి బాసటగా నిలిచాం..

**ప్రేమికుల రోజు ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం**



# ప్రేమ ఎంత మధురం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :*

ప్రతిక్షణం యుగమై గడిచింది. అనుక్షణం తపించిన ప్రతీరోజు నరకయాతన అనిపించింది. మనస్సుకు నచ్చిన మరో మనిషికి చోటు ఇవ్వలేమని పరితపించిన క్షణాలేన్నో గడిచిన 14 ఏళ్ల ప్రేమ ప్రయాణంలో బాధను బందీల్లను భరించాం. ఎవరేమనుకున్నా మనస్సు ఒక్కటై కలిసిన ఆ యుగంతో ప్రతీ ఒక్కరికి బాసటగా నిలిచాం. తీరా ఆలోచించేవరికి 14 ఏళ్ల ప్రేమ ప్రయాణం మధురానుబూతులను మిగిల్చింది. ముచ్చటగా ఇద్దరు బిడ్డలను కల్పించింది. అందుకే ప్రేమే ఎంత మధురం... ప్రియురాలు అంత కఠినం అనుకుంటే పొరపాటే ప్రేమను పంచుకున్న ప్రియురాలు ఒక సంకేతమై నిలిచింది. కులాసాగా సాగిన తన సంసార నావకు దిక్సూచై నిలిచింది. వేసిన ప్రతీ అడుగుకు మడుగై తాను ముందుండి నడిపించింది. బాధల్లో కష్ట సుఖాల్లో తోడు నీడై ఆ జన్మాంతం నాతో సప్తపదులు నడిచింది. చెరగని ఆ ప్రేమకు సంతకమై నేడు సంసారానికి సాంకేతికమై ఆమె ప్రథమురాలు అయ్యింది. తెలిసి తెలియని ప్రేమలో పడి మగ్గుతున్న మా యవ్వనానికి పెద్దలు అంగీకరించక పోతే ఎదురు నిలిచి నాకు తోడుగా నాతో నడిచింది. కొత్తగూడెం టూ మంచిర్యాల గడిచిన 14 ఏళ్ల ప్రేమ ప్రయాణం మరిచిపోలేని జ్ఞాపకంగా మిగిలిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ టిఆర్ఎస్ నాయకులు నవతన్ కారుణ్య ప్రియాంక మధ్యన జరిగిన ప్రేమ వివాహం ప్రేమికుల రోజు సందర్భంగా ప్రజాజ్యోతితో పంచుకున్న జ్ఞాపకాలు ఇవి. మంచిర్యాలకు చెందిన కారుణ్య ప్రియాంక సింగరేణి కుటుంబానికి చెందినది తన తండ్రి సిరిల్ విజయరాజు ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్నారు. చదువురీత్యా ఆ అమ్మాయి మంచిర్యాల నుంచి డిగ్రీ నిమిత్తం కొత్తగూడెం సింగరేణి ఉమెన్స కళాశాలలో చదివింది. ఆ క్షణంలో కొత్తగూడెంకు చెందిన నవతన్ అనే యువకుడు తన అక్కను ఉమెన్స్ కళాశాలలో హాస్టల్లో చేర్చేందుకు వెళ్లాడు. ఆ క్షణంలో చూసిన అమ్మాయి మనస్సులో చెరగని ముద్ర వేసుకున్న నవతన్ ప్రేమను పంచుకునేందుకు 2006 నుంచి 2010 వరకు పరితపించాయి. ఆ అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు మనస్సు అంగీకరించిన పెద్దలు ఒప్పుకోక పోవడంతో ఎంతో మదన పడి మనో వేదన చెందుతున్న ఆ క్షణంలో అమ్మాయి తండ్రి విజయరాజు బలమైన హెచ్చరికతో తనను శాసించినప్పటికీ మదిలోనే ఆమె ప్రతిమను పెట్టుకున్న నవతన్ ఏ క్షణమైన .. ఎన్ని యుగాలైనా.. ఆమె నా సహ ధర్మ చారి అని నిశ్చయించుకుని తన తల్లితండ్రులైని జపానియా లిల్లిలను కష్టమైన ఒప్పించి ఆమెను ఇష్టంగా భావించి పెళ్లి చేసుకునేందుకు నిశ్చయించుకున్నాడు. తాను జరిపిన రైలు ప్రయాణంలో మర్చిపోలేని జ్ఞాపకంగా తన వెన్నంటే ఉండి పెద్దలైన ఆ నాటి డిఎస్పి దేవదాస్ నాగుల్, ఆ నాటి మంత్రి కోనేరు నాగేశ్వరరావు, సిపి ఐ పార్టీ నాయకులు, ప్రస్తుత ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషాలు చేసిన సహకారం , అందించిన మమకారాన్ని మర్చి పోలేని ప్రేమికుడు నవతన్ చెప్పుకొచ్చాడు. 14 ఏళ్ల ప్రేమ ప్రయాణంలో ఆమె నేను చేసుకున్న బాసలు , గడిచిన క్షణాలు గుర్తిండి



పోయేలా మా ప్రేమకు చిహ్నంగా నిలిచిన హెరోనిక , యువన్ సాక్ష్యంగా నిలిచారు. ప్రేమించిన మనస్సుకు అడ్డంకులు ఎదురైనప్పటికీ ఎన్ని అవాంతరాలు దాటిన జ్ఞాపకంగా మారిన మధుర స్మృతులకు ఆ నాటి దోస్తులే రాజీవ్, శ్రీకాంత్, కిరణ్, జగ్గు,సురేష్, నరేష్ , క్రాంతి నాతో నడిచిన క్షణాలు మరిచి పోలేను. అందుకే సమాజంలో ప్రేమకు ఉన్న బలం అంతింత కాదని చెప్పుకుంటాం. ప్రేమ విఫలమైతే కోరి ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. అది ఎప్పటికీ తప్పే అని అనిపిస్తుంది. మనస్సుని మనిషి గెలవడమే ప్రేమకు ఉన్న నిర్వచనమని రుజువు చేసుకున్నాం. అందుకే ఎప్పటికీ.. ఇప్పటికీ.. ఎన్నటికీ ప్రేమ ఎంతో మధురం...

## చికెన్ ఇష్టంగా తింటారా తస్మాత్ జాగ్రత్త ?

(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్యంగా మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ పొరుగు రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వమైతే కొన్ని రోజులు చికెన్ తినవద్దని హెచ్చరించింది.బర్డ్ ఫ్లూ సహజంగా జంతువుల నుండి మనుషులకు సోకుతుంది... ఇది కోళ్ళనుండే ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు గడిపితే ఇది సోకే అవకాశం ఎక్కువగా వుంటుంది.ఇక బర్డ్ ఫ్లూ సోకిన కోళ్లను తిన్నా వ్యాపిస్తుంది. అయితే చికెన్ ను బాగా శుభ్రం చేసుకుని ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. అలాకాకుండా ఉడికీఉడకని చికెన్ తినడంద్వారా ఇది మనుషులకు వ్యాప్తి చెందుతుంది. అయితే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా వున్న నేపథ్యంలో చికెన్ తినకుండా వుండటమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.బర్డ్ ఫ్లూ అనేది అంటువ్యాధి కాదు. ఒకరినుండి ఒకరికి వ్యాపించదు. కానీ జంతువులు, పక్షుల నుండి మనుషులకు మాత్రం వ్యాపిస్తుంది. పక్షుల్లో ఇది మరణాలకు దారితీస్తుంది... అలాగే మనుషుల్లో కూడా సమయానికి వైద్యం అందకుంటే ఇది ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించగానే వైద్యసహాయం పొందడం ఉత్తమం.బర్డ్ ఫ్లూ లక్షణాలు : పౌల్ట్రీ ఫారాల్లో ఒకేసారి వందలాదిగా కోళ్లు చనిపోతే అందుకు బర్డ్ ఫ్లూ కారణం కావచ్చు. ఇది పౌల్ట్రీ రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిలిస్తుంది. ఇది మనుషుల్లో తీవ్ర అనారోగ్యానికి కారణం అవుతుంది. ముఖ్యంగా పౌల్ట్రీ రంగంలో పనిచేసేవారికి ఇది సోకే అవకాశం ఎక్కువగా వుంటుంది.బర్డ్ ఫ్లూ సోకిన 2 నుండి 6 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. ఇది సోకినవారు జలుబు, ముక్కుకారడం, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది వుంటుంది.ముక్కు మూసుకుపోవడం,గొంతునొప్పి, దగ్గు లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో బర్డ్ ఫ్లూ కారణంగా తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయి. తీవ్రమైన తలనొప్పి, హైఫీవర్, తీవ్ర అలసట, కాళ్లు చేతుల కండరాల నొప్పులు, వికారం, వాంతులు విరేచనాలతో ఇబ్బందిపడతారు. ఒక్కోసారి ఇది అవయవ వైకల్యానికి ,న్యుమోనియాకు దారితీస్తుంది. ప్రాణాంతకంగా కూడా మారవచ్చు.ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసాయం పొందాలి. అయితే వైరస్ సోకినతర్వాత వైద్యం తీసుకోవడంకంటే సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడం మంచింది. కాబట్టి కొద్దిరోజులు చికెన్ కొద్దిరోజులు చికెన్ కు దూరంగా వుండటం మంచిది. అంతగా చికెన్ తినాలనుకుంటే బాయిలర్ కోడి చికెన్ ను బాగా ఉడికించి తినాలని నిపుణులు తెలుపుతున్నారు.

# రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోంది

**ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి**

**ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానే**

**సమ సమాజ స్థాపన–సోసిలిస్టు రాజ్యమే సీపీఐ లక్ష్యం**

**స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిపిఐ సిద్ధం**

**సీపీఐ శత వసంతోత్సవాలు పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంకోసం నాంది కావాలి**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి :*

రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వాసవి హాల్ లో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉందని, అధికారం కోసం బిజెపి ఎంతకైనా తెగిస్తున్నారుని, అందులో భాగంగానే అక్రమ కేసులు పెట్టి సీబీఐ, ఈ డి ద్వారా దాడులు జరుపుతూ ప్రతి పక్షాలను భయపెడుతున్నారునివిమర్శించారు. మావోయిస్టులను మార్చ్ వరకు లే కుండా చేస్తాం అని అమిత్ షా ప్రకట న వెనక ఆంతర్యం ఏంటి అని, ప్రశ్నిం చే గొంతుకులను నలిపివేయటమే బిజెపి ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపన–సోసిలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యం అని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాడ పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పంచాయతీలో సిపిఐ కి ప్రాతినిధ్యం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లా వ్యాప్తంగా సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని, శత వసంతాల వేడుకలతో పార్టీ ప్రజా సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శ ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సర్ రెడ్డి పుల్లారెడ్డి ఎస్ డి సలీం, కే సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మి కుమారి, నారాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, బుర్ర కేశవరావు, నారాయణ, ఎండి యూసుఫ్, ధర్మ, గుగ్గిల కృష్ణ, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శిగా పి.మాధవ నాయక్





*కొత్తగూడెం సింగరేణి , ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :*

అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ 19వ త్రై వార్షిక మహాసభలు ఈ నెల 12,13 తేదీల్లో నాగపూర్ లో జరిగినవి. ముఖ్య అతిథిలుగా కేంద్ర బొగ్గు శాఖామాత్యులు జి. కిషన్ రెడ్డి ,సురేంద్ర కుమార్ పాండే, BMS ఆల్ ఇండియా ఉప ప్రధాన కార్యదర్శి. మొదటిరోజు కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సిఎంపిఎఫ్ ట్రస్ట్రీ బోర్డ్ సభ్యులు హాజరయ్యారు. గురువారం జరిగిన కార్యక్రమంలో అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ జాతీయ నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగినది. కార్మిక పక్షపాతి, కార్మిక బంధు, ఎల్లప్పుడూ కార్మికుల శ్రేయస్సు కోసం తపిస్తూ కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడే పి. మాధవ నాయక్ రెండవ సారి అఖిల్ భారతీయ ఖాదాన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పి మాధవ నాయక్ మాట్లాడుతూ తిరిగి జాతీయ కార్యదర్శి గా అవకాశం కల్పించి న జాతీయ నాయకులకు ముఖ్యంగా బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి మాధవ నాయక్ సింగరేణి కార్మికుల తరపున, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కొత్తగూడెం తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎస్. పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ వినయ్ కుమార్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి. కృష్ణా రెడ్డి, కార్యదర్శి ఊట్ల గణేష్, కొత్తగూడెం కార్యదర్శి వి. నాగప్రసాద్, ఇల్లందు ఉపాధ్యక్షులు నాయిని సైదులు, జాయింట్ సెక్రటరీ నాగేశ్వర రావు, మణుగూరు ఉపాధ్యక్షులు బి. కిషన్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



*భద్రాచలం, ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :*

భద్రాచలం దివ్యక్షేత్రం లోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి ఆరునెలల జైలుశిక్ష, రూ.3లక్షల జరిమానా

*భద్రాచలం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి ):*

చెల్లని చెక్కు కేసులో ఓ వ్యక్తికి ఆరు నెలలు జైలుశిక్షతో పాటు రూ.3లక్షల జరిమానా (నష్టపరిహారం) విధిస్తూ భద్రాచలం జుడిషీయల్ మెజిస్ట్రేట్ శివనాయక్ గురువారం తీర్పునిచ్చారు. ఎటపాక గ్రామానికి చెందిన వరకా శ్రీనివాసరావు తన సొంత ఖర్చుల నిమిత్తం రూ.3లక్షలు పడిగ రాజేందర్రెడ్డి వద్ద చెక్కును హామీగా ఇచ్చి డబ్బు తీసుకున్నాడు. ఈ క్రమంలో రాజేందర్రెడ్డి నిర్ణీత గడువులోగా ముద్దాయి వరకా శ్రీనివాసరావు డబ్బులు చెల్లించకపోవడంతో హామీగా ఇచ్చిన చెక్కును బ్యాంకులో డెబిడ్ చేశారు. ఆ చెక్కు ఇచ్చిన అకౌంట్లో నగదు. లేకపోవడంతో చెక్కు బౌన్స్ అయింది. ఆ చెల్లని చెక్కును పడిగ రాజేందర్రెడ్డి న్యాయవాది రావి రామ్మోహనరావు ద్వారా కోర్టులో చెక్ కేసు వేయగా శ్రీనివాసరావుకు రూ.3లక్షల జరిమానాతో పాటు ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ ఈ తీర్పును జడ్జి వెలువరించారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమం



*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి )*

గురువారం స్వాతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు 146వ జయంతిని పురస్కరించుకొని టిఎన్జీవోస్ భవనం నందు ప్రెసిడెంట్, సెక్రెటరీ డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రాన్ని సిద్ధించడంలో ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు స్వాతంత్ర ఫలాలు భారత పౌరులైన మనము అనుభవిస్తున్నామని తెలుపుతూ, మహిళా హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వారిలో సరోజిని నాయుడు అగ్రగన్యులని తెలుపుతూ, ప్రతి ఒక్క భారతీయ పౌరుడు వారిని సందర్భోచితంగా మననం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శ్రీనివాస్ అంజిబాబు హరీష్ పాషా తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో మూడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు : కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్ ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి :*

ఇతర రాష్ట్రాలలో హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లూయెంజా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో దాని వ్యాప్తిని నిరోధించేందుకు, ముందస్తు చర్యల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ , చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి కోళ్ల దిగుమతిని అరికట్టేందుకు అశ్వరావుపేట, దమ్మపేట మండలం అల్లిపల్లి , చర్ల మండలం తేగడ వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు చేసి కోళ్లు, కోడి గుడ్ల వాహనాలు వస్తుంటే వెంటనే తిరిగి వెనక్కి పంపిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షించడానికి ఆర్ ఆర్ టి ( రాపిడ్ రెస్పాన్స్ టీం )బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బృందాలలో ఒక డాక్టర్, పారవేట్ హెల్పర్ వీరు ప్రతి గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులకు వైరస్ రాకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై తగు సూచనలు ఇప్పటికే చేసి ఉన్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా కోళ్లకు ఏదైనా సమస్య ఉంటే పశుసంవర్ధక శాఖ అధికారులు లేదా డాక్టర్ కు వెంటనే తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

## నారాందాస్ స్వామి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



*టేకులపల్లి, ఫిబ్రవరి 13,ప్రజాజ్యోతి :*

మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన నారాందాస్ స్వామి అనారోగ్యంతో మృతి చెందిన వారి భౌతిక దేహానికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టేకులపల్లి మండలం లచ్చతండ గ్రామానికి చెందిన గుగులోత్ సక్రియా అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి స్వగృహానికి వచ్చి మృతుడి భౌతిక దేహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య దళిసింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, బుర్ర ధర్మయ్య గౌడ్, దోర్నాల మోహన్ రావు రవి తదితరులు పాల్గొన్నారు.

## తేజావత్ సూర్యం సేవలు చిరస్మరణీయం - ఎమ్మెల్యే పాయం



*బూర్గంపహాడ్, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :*

మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం సేవలు చిరస్మరణీయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అంజనాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించి స్మారక శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఉమ్మడి మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీలో ఐదుసార్లు సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,బట్టా విజయ్ గాంధీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండుగంజాయి పట్టివేత




*భద్రాచలం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :*

వాహన తనిఖీల్లో ఎండుగంజాయి పట్టుకున్నట్లు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సీహెచ్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. జిల్లా డిప్యూటీ కమీషనర్ జనార్ధనరెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ గణేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి అదేశాల మేరకు కూనవరం రోడ్లో ఆర్టీఏ కార్యాలయం వద్ద సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టగా యమహా బైక్ అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేయగా ఎండుగంజాయి ఉన్నట్లు నిర్ధారణ చేసి వాహనంపై ఉన్న వ్యక్తులను విచారించగా నల్గొండకు చెందిన ముంత నీవన్, నగిరికంటి సుభాష్లుగా చెప్పి ఒరిస్సా లోని మోటు నుంచి నల్గొండకు ఎండుగంజాయిని తరలిస్తున్నామని చెప్పడంతో ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకుని యమహా బైక్, రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు సుధీర్, హరీష్, వెంకట్, హనుమంతరావు, ఉపేందర్ ఉన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.3లక్షలు ఉంటుందని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ఎంవీఐ

*భద్రాచలం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :*



వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. గురువారం యూనిట్ కార్యాలయంలో వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, హెల్మెట్ భారం కాదని... భరోసా అన్నారు. రోడ్డు భద్రత నినాదం కాదని జీవన విధానమన్నారు. వాహనపత్రాలు కలిగి ఉండటంతో పాటు రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే నేరమని... లైసెన్స్ పొందాకే వాహనాలు నడపాలన్నారు. అనంతరం వాహనదారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్





*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి :*

భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటి ల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూ చించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ , దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వి వరాలు తెలుసుకొని కొంత విప్ప పు వ్వు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థా నం ఈవో రమాదేవి , దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆల య ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### – డీఈ, ఏఈలకు ఐటీడీఏ పీవో రాహుల్ సూచన

*భద్రాచలం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :*

గిరిజన గ్రామాల్లో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుతున్న పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరితగతిన పూర్తిచేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఇంజనీరింగ్ విభాగం డీఈ, ఏఈలకు సూచించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్లో వారితో పనుల పురోగతిపై మండలాల వా రీగా సమీక్ష జరిపారు. పీవో మాట్లాడుతూ పాఠశాలలకు సంబంధించిన పను లు పెండింగ్లో లేకుండా కిచెన్షెడ్, డైనింగ్హాల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తికావాలన్నారు. అడిషనల్ క్లాస్రూమ్లు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని, వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెటరీ నిర్మాణానికి సంబంధించి పనులు 20వ తేదీనాటికి పూర్తయ్యేలా చూడాలన్నారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా మరో కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యేలా చూడాలన్నారు. గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నివాస గృహాల పనులు, గిరిజన గ్రామాల్లో రోడ్డు పనులు, పంచాయతీ



భవనాల పనులు మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేయాలన్నారు. పనులు పూర్తయితే వెంటనే ఎంబీఏ రికార్డు కార్యాలయానికి అందజేలా చూడాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, అంగన్వాడీలకు మైనర్ రిపేరు పనులుంటే ప్రతిపాదనలు తయారుచేసి పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డీఈ రాజు, ఏఈలు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్లు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం

### – పోస్టర్ ఆవిష్కరించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

*భద్రాచలం, ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి :*

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అపరభగీరధుడు, తెలంగాణ రాష్ట్రం సాధించిన జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా 17న రాష్ట్రంలో హరితసేన ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో వృక్షార్చన వాల్పోస్టర్లను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేగా మా



ట్లాడుతూ కేసీఆర్ జన్మదినం నాడు ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమానులు మూడు మొక్కలు నాటి తెలంగాణ అంతటా హరితవనంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో–కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు, నాయకులు గుంజా ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, రోహిప్పాషా, లంకపల్లి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా!

### ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి

*టేకులపల్లి, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, ఉపాధ్యాయులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని పిఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో పర్యటించి ఉపాధ్యాయుల పలు సమస్యల గురించి తెలుసుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కారానికి తన వంతు 100శాతం కృషి చేస్తానని మీ అందరి సమక్షంలో హామీ ఇస్తున్నాను అని తెలిపారు. బంజారా ఉపాధ్యాయులకు, ప్రజలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్యదర్శి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బిఎం విజయనిర్మల,జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్ , టేకులపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.మోతిలాల్ , బి. రమేష్ బాబు ,టేకులపల్లి ఎంఈఓ ఏ.జగన్ ,పిజి హెచ్ఎం జోగా రవి ,ఇల్లందు మండల అధ్యక్షులు డి. రమేష్ ఎం. రమణ , మంగ్త్య ,బాలాజీ, రాందాస్,వెంకట రామయ్య , శంకర్ , కస్నా , మంగీలాల్ తదితరా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భళ..విద్యార్థి... భళా

**పోటీతత్వమే ఈ విద్యార్థులను ప్రత్యేకంగా నిలిపింది**

**ప్రపంచ రికార్డులు సాధిస్తున్న అశ్వారావుపేట స్కూల్ కాంప్లెక్స్**

**"సృజనకిరణం" పేరుతో ప్రత్యేక కార్యక్రమం**

**ఉపాధ్యాయుల కృషిని మరువలేం**














పి.హరిత, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి:**

విద్యార్థుల ప్రతిభకు పదునుపెట్టడమే కాకుండా వారిలో దాగిన నైపుణ్యాలను వెలికితీస్తూ భావిపౌరులను తయారు చేసేందుకు నిరంతర కృషి చేస్తూ తమ దైన శైలిలో విద్యార్థుల అభ్యున్నతికి శ్రమిస్తున్నారు అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సముదాయంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు. కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత సారథ్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతీ సంవత్సరం ప్రత్యేక దినోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందిస్తున్నారు. పేపర్ 'పెన్సిల్, రీడ్, వంటి కార్యక్రమాలను నిర్వహించి అధికారుల మన్ననలను అందుకున్నారు. నిత్యం విద్యార్థులతో గ్రంధాలయ పుస్తక పఠనాన్ని అలవర్చుతున్నారు. ప్రార్ధన సమయంలోను, సాయంత్రం పాఠశాల ముగింపు సమయంలోనూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాంప్లెక్సు స్థాయిలోని వివిధ పాఠశాలల మధ్య ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని సృష్టించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించడమేకాకుండా విద్యార్థులందరిని ఒకచోట చేర్చి కాంప్లెక్సు వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల స్వీయ రచనలను,గీసిన చిత్రాలను మలచి "సృజనకిరణం" పేరుతో సముదాయ సంచికను నిర్వహిస్తున్నారు. వీరు చేస్తున్న వివిధ వినూత్న కార్యక్రమాలు ప్రపంచ రికార్డులు సాధిస్తున్నాయి. గతసంవత్సరం భారత స్వాతంత్య్ర దినోత్సవం రోజున సమగ్రశిక్ష, మరియు విశ్వ గురు వరల్ రికార్డ్స్ సంస్థ వారు సంయుక్తంగా నిర్వహించిన మేరాభారత్ మహాన్ కార్యక్రమంలో ఈ సముదాయ విద్యార్థులు పాల్గొని "విశ్వ గురు వరల్డ్ రికార్డు" ను సాధించారు. సి.ఆర్ .పి ప్రభాకరాచార్యులు అందిస్తున్న సహకారంతో 2011 నుండి వివిధ జాతీయ ,అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న పోటీలలో విద్యార్థులు పాల్గొనడమేకాకుండా బహుమతులు పొందుతున్నారు. ఇప్పటి వరకు 6 ప్రపంచ రికార్డులు సాధించడంతో పాటు అంతర్జాతీయ సంస్థల ప్రశంసలు పొందుతున్నారు.

**సాధించిన రికార్డులు ఇలా....**

–తొలిసారిగా 2015 లో ఎక్కడా లేనివిధంగా ఒకే వేదికపై సముదాయ వార్షికోత్సవ నిర్వహణకు స్టేట్ బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం

**సృజనకిరణం సముదాయ వార్షిక సంచిక ముద్రణకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం**

– వృక్ష శతకం కోటి పద్యార్చన లో సముదాయ విద్యార్థులు పాల్గొన్నందుకు గాను భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం

– అమ్మ,నాన్న ,గురువు శతక పద్యార్చనకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం,అమెరికావారి ప్రశంసా పత్రం

**శతాధిక కవి పరిచయ కార్య్కరకమం నిర్వహణకు గాను హోప్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డులో స్థానం**

– దేశభక్తి గీతం సామూహిక గీతాలాపనలో సముదాయ విద్యార్థులు పాల్గొన్నందుకు గాను గురజాడ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి అంతర్జాతీయ అవార్డు

– సమగ్రశిక్ష తెలంగాణా, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ వారు సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మేరాభారత్ మహాన్ కార్యక్రమం లో సముదాయ విద్యార్థులు పాల్గొ న్నందుకు విశ్వగురు వరల్డ్ రికార్డ్సులో స్థానం –రీడ్ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర అ ధికారుల నుండి ప్రశంసలు. విద్యార్థులలో దాగిన సృజనను వెలికి తీస్తున్నాం....

కాంప్లెక్సులో అన్ని ప్రత్యేక దినోత్సవాలను,జాతీయ పండుగలను నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. కాంప్లెక్సులోని ఉపాధ్యాయులంతా ఏకతాటిపై ఉంటూ కాంప్లెక్సు మేళాలు, కాంప్లెక్సు వార్షికోత్సవాలను నిర్వహిస్తూ విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికితీస్తూ, వారి సామర్ధ్యాలను పెంపొందించుటకు కృషీ చేస్తున్నారు. సి.ఆర్.పి కృషితో సృజనకిరణం పేరుతో కాంప్లెక్సు సంచికను ముద్రిస్తున్నాం.

## మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభం




**టేకులపల్లి, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఈనెల 17వ తేదీ టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డ్ లో మిర్చి పంట కొనుగోలు కేంద్రం ప్రారంభమవుతుందని ఇల్లందు మార్కెట్ సెక్రెటరీ నరేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టేకులపల్లి మండల రైతుల ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. రైతులకు అవుతున్న రవాణా ఖర్చును దృష్టిలో మన వద్ద మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం చేస్తున్నందున టేకులపల్లి మండల వ్యాప్తంగా జీబులో తిరుగుతూ రైతులకు అవగాహన కలిగేలా ప్రచారం నిర్వహించారు. మార్కెట్ సిబ్బంది రంజిత్, మధు పాల్గొన్నారు

## సర్వ మానవ శ్రేయస్సే రామతత్వం

**రథంలో శ్రీరామ పాదుకలతో అచ్చంపేట నుండి భద్రాచలం పాదయాత్ర**

**సత్యం,ధర్మం శ్రీరాముని మార్గాలు..వాసుదేవ గురుస్వామి**





**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :**

సర్వమానవ శ్రేయస్సే శ్రీరామతత్వమని, సత్యం ధర్మం శ్రీరాముని మార్గాలని అఖిలభారత హరేరామ హరేకృ ష్ణ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు వాసుదేవ గురు స్వామి( ఉంగరాల వీరవెంకట సుబ్బారావు) అన్నారు. శ్రీ సీతా రామచంద్ర స్వామి దివ్య రథోత్సవ పాదయాత్ర సమితి ఆధ్వర్యంలో 14వ రథయాత్ర అచ్చంపేట నుండి భద్రాచలం 200 మంది భక్తులతో పాదయాత్ర ఆరో రోజుకు అశ్వారావుపే ట చేరుకుంది. ఈ పాదయాత్ర బృందానికి స్థానిక షిర్డీసాయి సేవా సమితి సభ్యులు ఘనంగా స్వాగతం పలికి వచ్చి న వారికి అల్పాహారం విడిది ఏ ర్పాటు చేశారు. పాదయాత్ర బృందానికి వినాయకపురం హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ వారికి అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ శ్రీ రామచంద్రుడు తండ్రి మాట కోసం పాదయాత్రగా వనవాసం చేశారని, అం దులో కూడా లోకకళ్యాణం ఇమి డి ఉందన్నారు. సర్వ మానవులను ఉద్ధరించడమే రామతత్వం అని రాము ని కన్నా మించినది రామతత్వమన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం పేర్నిడి వెంకటరమణ,వెంకటేశ్వరరావు,యేలూరి శ్రీనివాసరావు, షిర్డీసాయి సేవ సమితి సభ్యులు పంబి హరి,మంగదొడ్డి మురళి,ముళ్ళపూడి సూరిబాబు,శ్రీదేవి,వేమన శ్రీనివాస్ నాయుడు,లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,తిరుమలశెట్టి అప్పారావు, పృధ్వి, ఆనంద్, సాయి, శివశంకర్, రమాదేవి,సత్యవతి,పావని,జ్యోతి పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి జగన్నాధపురంలో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం





**పాల్వంచ, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ):**

పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు,ములకలపల్లి మండల మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు కుమార్తె వివాహం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్–1 లో జరిగిన సందర్భంగా పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.